బీఆర్ అంబేద్కర్ ఆదర్శనీయులు: సీపీఐ

విశాలాంధ్ర-పొన్నూరు : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పొన్నూరు ఐలాండ్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ప్రపంచ మేధావి అయినా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శనీయుడు అన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు రాజ్యాంగాన్ని మార్పు చేయాలని ప్రయత్నిస్తున్నారని, రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాపాడుకోవడం కోసం పరిశ్రమలను ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవడం కోసం మరో స్వతంత్ర పోరాటం చేయవలసిన పరిస్థితులు ఏర్పడిందన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు బృందం డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై పాడిన పాటలు ప్రజలను చైతన్యపరిచాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు, సీపీఐ నాయకులు రాజు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి జంపని గోవిందరాజు, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు గుంటూరు ఏడుకొండలు, ఆటో యూనియన్ నాయకులు జి.వెంకయ్య, కార్యదర్శి వెంకటేష్, సీతారామయ్య, సెంట్రింగ్ యూనియన్ ప్రెసిడెంట్ పగడాల వెంకటేశ్వర్లు, చందోలు ఎగ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల : భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి జయంతి వేడుకలను వామపక్షాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రమైన దుగ్గిరాలలో సీపీఎం కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నాయకులు మాట్లాడారు. మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తూ అనేక వ్యవస్థల్ని కూడా సర్వనాశనం చేస్తూ ఒక నియంత పరిపాలన సాగిస్తుందని అన్నారు. ఇటువంటి సందర్భంలో మోదీని సాగనంపాలని కృతనిశ్చయంతో వామపక్షాలు దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారు. సీపీఎం నాయకులు సాంబశివరావు, సీపీఐ తుమ్మపూడి గ్రామ కార్యదర్శి షేక్ కరిముల్లా, సీపీఎం మండల నాయకులు జెట్టి బాలరాజు, వల్లభనేని సాంబశివరావు, యోగేశ్వరరావు, బ్రహ్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెదకాకానిలో: పెదకాకాని సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రజావ్యతిరేక నిరంకుశ మతోన్మాద బీజేపీని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అని శుక్రవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు ప్రచార బేరి యాత్ర సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నేతాజీ, సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పి.సత్యనారాయణ ప్రారంభించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి రైతు సంఘం నాయకులు సంకురి నీలాంబరం, పాటిబండ్ల డేవిడ్ రాజు, వై.నేతాజీ, పి.సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ అధ్యక్షతన జరిగిన ప్రచార సభలో నేతాజీ, పి.సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని 75 సంవత్సరాల క్రితం అంబేద్కర్, గాంధీ, మౌలానా ఆజాద్, పటేల్, బాబు జగ్జీవన్ రావ్ వంటి మహా నాయకుల నేతృత్వంలో మనం రూపొందించుకున్న రాజ్యాంగం సైతం నేడు మోదీ, అమిత్ షా ప్రభుత్వానికి కంటికింపుగా ఉందని అన్నారు. రాజ్యాంగానికి మూల స్తంభాలుగా ఉన్న ప్రజాస్వామ్యం లౌకికతత్వం, సామాజిక న్యాయం వంటి గొప్ప విలువలను ఈ ప్రభుత్వం కాల రాస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేతినేని అగస్టిన్, బాబురావు, దర్శి లింగారావు, శ్రీనివాసరావు, రెంటాల కుమారి, నంబూరు శాఖ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, కోటిపల్లి సత్యనారాయణ, సంకూరు నీలాంబరం, బి.సాంబయ్య, కె.రాఘవయ్య, బాబురావు, దీవి నరసింహారావు, పి.జోసెఫ్ పాల్గొన్నారు.

తాడికొండ : సమాజ మార్గదర్శకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివ శంకర్ రావు అన్నారు. తాడికొండ ఎస్సీ కాలనీలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివ శంకర్ రావు మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అలాగే వైసీపీ ఆధ్వర్యంలో తాడికొండ ఎస్సీ కాలనీ జయభారత కాలనీ పోలీస్ స్టేషన్, లాంగ్రామం అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడ్డరోడ్డు మదర్ తెరిసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా జరిగాయి. టీడీపీ ఆధ్వర్యంలో తాడికొండ ఎస్సీ కాలనీ లామ్ గ్రామంలో వేడుకలను నిర్వహించారు. పలుచోట్ల మహిళా సమాఖ్య నాయకురాలు కోట రత్న కుమారి, సీపీఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు, పార్టీ నాయకులు కనగాల పూర్ణచంద్రరావు, ఇమ్మడి రామారావు, తాడికొండ జడ్పీటీసీ గుడిమెట్ల జ్యోతి, వైసీపీ నాయకులు తాళ్ల శివ నాగరాజు, బండ్ల పున్నారావు, మాదాసు యేసురత్నం, ఉండవల్లి నరసింహా రావు, టీడీపీ నాయకులు బొబ్బిలి భాస్కరరావు, షేక్ జఫరుద్దీన్, బీజేపీ నాయకులు షేక్ శివ బాబు, ఎం.ప్రకాశం, ఏ.గోపి, సామాజిక కార్యకర్త వై. అంజిరెడ్డి, ఎస్.రాజ్ కుమార్, తలతోటి పోలరాజు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, ADITHYA AKHILA (Old Name) W/o. SANISETTY ADITHYA, R/o. Flat No.103, Pamulapati Heights, 10/4 Line, Arundelpet, Near Tagoor Statue, Guntur - 522002, Guntur District, Andhra Pradesh, have changed my name to SANISETTY AKHILA. Hereafter my name is known as SANISETTY AKHILA.

Court Notice
IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE::GUNTUR
O.S.No: 29 / 2020

Between:
Borra Syam Prakash, Rep.by his G.P.A. Holder, Shaik Rasool Saheb **- Plaintiff**
AND
Marasu Sambasiva Rao & Others **- Defendants**

To,
D-4:Marasu Gopi, S/o. Late Samba Siva Rao, R/o.Door No:12-11-67, 3rd line Ramireddy Thota, Guntur.

పై నెంబరు దావాని వాది తనకు రావలసిన బాకీ వసూలు నిమిత్తము ప్రతివాదులపై దాఖలు చేయగా సదరు దావాలో 4వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది:28-04-2023**న **ఉ. గం.10-30 ని.లకు** పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

వాయిదా తేది: 28-04-2023
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
S. ఏడుకొండలు, వాది తరపు అడ్వకేట్, నగరంపాలెం, గుంటూరు.,
సెల్: 9849373199

Court Notice
IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.No: 204 / 2019

Between:
State Bank of India, RACPC Kannavarithota, Guntur, Rep. by its Manager- Recovery **- Plaintiff**
AND
Muddasar Najar Kathri & Another - Defendants

To,
D-2:Gajala Bano Kaatthri, W/o.Muddasar Najar Kathri, Flat No:5-B,Jaya Vijaya Residency, 4th line Lakshmi puram, Guntur-522006

పై నెంబరు దావాని వాది అయిన బ్యాంకు వారు వారికి రావలసిన బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేయగా సదరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది: 10-05-2023 న ఉ. గం.10-30 ని.లకు** పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు తెలియపరచమని అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

వాయిదా తేది: 10-05-2023
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
యల్.బాల కోటేశ్వరరావు, వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గుంటూరు లాడ్జిసెంటర్ సందడి సందడిగా మారింది. అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో: స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు వణుకూరి శ్రీనివాస్ రెడ్డి, అంబటి రత్తయ్య, వెంకటరెడ్డి, చెన్నంశెట్టి సాంబశివరావు, సయ్యద్ జాని గోల్డ్, సుంకర నాని, షేక్ కరీమ్, మల్లేల మోషే, బ్రహ్మం, మెహబూబ్, మేఘనాథ్, వాల్మీకి శ్రీనివాస్, భాగ్యరాజ్, రహంతుల్లా, దేవరపు శ్రీనివాస్, కావురి పరిసుద్ద నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కన్నా పాఠశాలలో: స్థానిక రైలుపేట కన్నా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ తదితర అంశాలలో అంబేద్కర్ జీవితంపై పోటీలు నిర్వహించి ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాఠశాల డైరెక్టర్ కన్నా మాస్టర్, ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తురకపాలెంలో: గుంటూరు రూరల్ తురకపాలెంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. పొలేష్, అజయ్, అమర్, ప్రవీణ్, మురళి, రాకేష్, అనిల్, ప్రతాప్, గోపి, జగదీష్, చింటు, అంబేద్కర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో: బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక ఏఎల్ కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫెడరే షన్ జిల్లా అధ్యక్షులు మేకల సుబ్బారావు, వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవీ ప్రసాద్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కట్టెబోయిన నరసింహారావు, ప్రముఖ బీసీ నాయుకులు వైకే., ఉగ్గం సాంబశివరావు, గంటా ప్రభుదాస్, మేకల మీరయ్య, భాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ భవన్‌లో: సమసమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ నిరంతరం కృషి చేశారని ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు తెలిపారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక ఎస్టీయూ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో మోహన రావు ప్రసంగించారు. ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ కొరివి విజయబాబు, డీఏ జోసెఫ్, ఎంపీ సుబ్బారావు, పేరేచర్ల శ్రీనివాసరావు, కొరివి అనిల్ కుమార్, కేవీ రమణ, బి.విజయబాబు, ఖాజావలి, ప్రకాశరావు, శ్రీనివాసరావు, మహంకాళేశ్వరరావు, అంకారావు పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయంలో: డీఈఓ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా విద్యాశాఖధికారి పి.శైలజ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ పాఠ్యపుస్తకాల మేనేజర్ వి.వజ్రబాబు, ఉర్దూ డీఐ ఎండీ ఖాసీం, జిల్లా విద్యాశాఖధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో: స్వేచ్ఛ, సమానత్వాన్ని జీవిత సూత్రాలుగా గుర్తించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక ప్రజాస్వామ్యాన్ని ఆకాంక్షించారని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నాజ్‌సెంటర్‌లోని రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి నివాళులర్పించారు. కార్పొరేటర్ పోతురాజు సమత, షేక్ ఫిరోజ్, తాడివాక సుబ్బారావు, గుంటూరు వెంకటేష్, బండ్లమూడి మధు, ఎర్రగోపు నాగేశ్వరరావు, మేళం సైదయ్య, కొనకల్ల సత్యం, కొత్తూరు వెంకట్, కొల్లి అనిల్, జిలాని, గంట కిరణ్, బాజీ మాస్టర్, రవి, రాము, హనుమాన్ బాబు, పోతురాజు చంద్రశేఖర్, అబ్దుల్ గఫూర్, సుందరం, మూర్తి, శ్రీను పాల్గొన్నారు.

మహనీయుడు అంబేద్కర్ : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: దేశంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా, సమానత్వంతో జీవించేందుకు అమూల్యమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డా.బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సభలో జిల్లా కలెక్టర్, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, మేయరు కావటి శివనాగ మనోహర నాయుడు, శాసనసభ్యుల మద్దాళి గిరిధర్, రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సభ్యులు డా.గోచిపాత శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కట్టెపోగు బసవరావు, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరి రావుతో కలసి పాల్గొన్నారు. డా. బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. వివిధ కార్పొరేషన్ ఛైర్మన్‌లు, దళిత నాయుకులు, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంటూరు కార్పొరేషన్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సామాజికవేత్త ఐడియా, ఐద్వ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గొళ్ళమూడి రాజ సుందర బాబు ఆధ్వర్యంలో లాడ్జిసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద గొట్టిపాడు సాంఘిక బహిష్కరణ బాధితులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2023 సంవత్సరంలో ఐక్య సమితి వారు ఆయన యొక్క ఆలోచన, ప్రవర్తన, సమాజం పట్ల బాధ్యత, పీడిత ప్రజల విముక్తి కోసం ఆయన చేసిన పోరాటం ప్రతిభను గుర్తించి జీసస్ మరియు బైబిల్ లోని ప్రవక్త అయిన మోసే, అబ్రహం లింకన్ వంటి ప్రముఖులతో సమంగా నిలిచిన విముక్తి ప్రదాతగా చేసి జై భీమ్ అనే నినాదాన్ని ప్రపంచానికి తెలియజేయడం గొప్ప సంతోషకరమైన సందర్భం అని అన్నారు. అంబేద్కర్ జయంతి వర్ధంతి లకు ఆయన విగ్రహాలకు ఫోటోలు దండలు వేసి దండం పెట్టడం కాకుండా ఆయన యొక్క సిద్ధాంతాలు, ఆశయాలు, ఆలోచన విధానాలు నిరంతరం సాధించేందుకు కృషి చేయాలని కోరారు.

గుంటూరు కార్పొరేషన్: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు బండ్లమూడి స్టాలిన్ బాబు ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా స్టాలిన్ బాబు మీడియాతో మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలన కొరకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు అంబేద్కర్. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు గుంటూరు జిల్లా అధ్యక్షులు జి బాబు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోలా.స్వర్ణ, నగర అధ్యక్షులు కొండ్రు స్వప్న, నగర అధ్యక్షుడు జే రత్నరాజు,మరియు మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.



బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో : బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కోలా అశోక్, ముప్పానా వెంకటేశ్వర్లు, కొల్లికొండ వెంకట సుబ్రహ్మణ్యం, కొల్లూరి హనుమంతరావు, ద్వారక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా టీడీపీ కార్యాలయంలో : శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గుంటూరు తూర్పు ఇంచార్జి నసీర్ అహ్మద్, గుంటూరు పశ్చిమ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, నగర పార్టీ అధ్యక్షుడు దేగల ప్రభాకర్ తదితరులు హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిట్టాబత్తిన చిట్టిబాబు, మానుకొండ శివప్రసాద్, కంచర్ల శివరామయ్య, గుడిమెట్ల దయారత్నం, చందవోలు శోభారాణి, దాసరి రమణ, రావిపాటి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి : ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బీజేపీని సాగనంపి దేశాన్ని కాపాడుకుందాం అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. భావన్నారాయణ పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఐ, సిపియం పార్టీల ప్రచార యాత్ర శుక్రవారం తెనాలిలో ప్రారంభమైంది. రైల్వే స్టేషన్ నుండి పెద్ద ర్యాలీ నిర్వహించారు. తదనంతరం సిపియం నాయకులు ములకా శివసాంబిరెడ్డి అధ్యక్షత వహించిన సభలో భవన్నారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ప్రజా సంపదను లూటీ చేసి ఆదానీ అంబానీలకు దోచిపెడుతున్నారన్నారు. సామాజిక న్యాయం కోసం కమ్యూనిస్టులు ఏప్రిల్ 14 నుండి 30 వరకు జరిగే దేశవ్యాప్త ప్రచారయాత్రకు ప్రజలు తోడ్పడాలన్నారు. సిపిఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు మాట్లాడుతూ రాష్ట్రానికి మోదీ చేసిన ద్రోహానికి ప్రాంతీయ పార్టీలు మోకరిల్లడం సిగ్గు చేటన్నారు. ప్రజాస్వామ్యాన్ని దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపియంలు ముందుకొస్తున్నాయని తెలిపారు. తదనంతరం లింగారావు సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో షేక్ హెస్సేన్ వలీ, ఎన్.రాజ్యలక్ష్మి, కె. రవికుమార్, సిపిఐ తెనాలి కార్యదర్శి కిరణ్, ఎఐయస్ఎఫ్ నాయకులు వెంకటేష్, యస్ఎఫ్ఐ నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల మార్గంలో జగన్: మంత్రి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల మార్గంలో సీఎం వైఎస్ జగన్ పరిపాలన కొనసాగిస్తున్నారని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున తెలిపారు. భారతరత్న, డాక్టర్ అంబేద్కర్ జయంతి 132వ జయంతి వేడుకలు నల్లచెరువు కమ్యూనిస్టు బొమ్మల సెంటర్‌లో స్థానిక పార్టీ నేత యాదాల చిన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ, పార్టీ కేంద్ర కార్యాలయం పర్యవేక్షకులు లేళ్ళ అప్పిరెడ్డి, నగర మేయర్ కావటి మనోహర్ నాయుడుతో కలిసి మంత్రి మేరుగు నాగార్జున అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి మేరుగు నాగార్జున మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపించిన బాట అందరికి ఆదర్శనీయం అన్నారు. కార్యక్రమంలో మిర్చియార్డు ఛైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, నూరి ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో : స్వేచ్ఛ, సమానత్వాన్ని జీవిత సూత్రాలుగా గుర్తించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక ప్రజాస్వామ్యాన్ని ఆకాంక్షించారని గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మిర్చియార్డ్ నందు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. మిర్చియార్డ్ డైరెక్టర్లు ఐ.వెంకటేశ్వర రెడ్డి, సెక్షన్ గ్రేడ్ సెక్రటరీ కె.శివారెడ్డి, మిర్చియార్డ్ ఇన్‌ఛార్జ్ పి. సుబ్రహ్మణ్యం, జీఆర్-2 సెక్రెటరీ పి.శ్రీకాంత్, అసిస్టెంట్ సెక్రెటరి, ఆఫీస్ సిబ్బంది, ఎగుమతి దిగుమ తుల యాజమాన్యం, వైఎస్సార్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మేడ్' ఆధ్వర్యంలో : గుంటూరు నగరంలో మోడల్ అసోసియేష్ ఆఫ్ దళిత ఎంప్లాయిస్ (మేడ్' అసోసియేషన్ గుంటూరు నగర అధ్యక్షులు గుండాల ప్రసాద్ సారధ్యంలో జరిగిన అంబేద్కర్ 132వ జయంతి వేడుకల్లో మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్, జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు గోచిపాత శ్రీనివాస్‌లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్ అసోసియేషన్ నాయకులు శృంగారపాటి శ్యామ్ సుందర్, పినపాటి ఆనంద్, అంకాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భీమ్ భారత్ ఆధ్వర్యంలో : సామాజిక ప్రజాస్వామిక తత్త్వవేత్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా స్థానిక అరండల్‌పేటలోని భీమ్ భారత్ కార్యాలయం నుంచి శంకర విలాస్ మీదగా లాడ్జి సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ మహోత్సవ ర్యాలీకి భీమ్ భారత్ జిల్లా నాయకులు యరగుట్ల సుజాత రావు నాయకత్వం వహించారు. ఈ ర్యాలీలో భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు జెల్డి మోహన్, దొడ్డా రాజేంద్ర ప్రసాద్, పసుమర్తి రమేష్ కుమార్, రావినూతల కమల, జిల్లా నాయకులు బొరుగ్గడ్డ విల్సన్ రాజ్, ఉప్పలపాటి మునియ్య, మేక రవి కుమార్ తదితరులు ఉన్నారు.

నూరి ఫాతిమా ఆధ్వర్యంలో: ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం తూర్పు నియోజకవర్గంలో తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఏటుకూరు రోడ్డులోని మూడు బొమ్మల సెంటర్‌లో..అంబేద్కర్ విగ్రమానికి ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, నూరి ఫాతిమాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్లు షేక్.ఫర్జాన, వేముల జ్యోతి పద్మజ, పాపతోటి అంబేద్కర్, 17వ డివిజన్ కన్వీనర్ యాదాల చిన్న వెంకటేశ్వరరావు, కొండారెడ్డి శ్రీను తదిరులు పాల్గొన్నారు.



అవగాహన సంస్థ ఆధ్వర్యంలో: అంబేద్కర్ ఈ దేశ ప్రజల ఉమ్మడి ఆస్తి అని ప్రముఖ విద్యావేత్త ఆర్‌వీ సింగరయ్య అని అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండి జమదగ్ని, ఆర్.వెంకట రత్నం, ప్రసాద్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



తాడేపల్లి: భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సిపిఐ, సిపిఎం, పార్టీల తాడేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం కుంచనపల్లిలో ప్రారంభమైంది. దళితవాడలోని అంబేద్కర్ విగ్రహానికి కెవిపిఎస్ గుంటూరు జిల్లా కన్వీనర్ నల్లపు కిషోర్ బాబు, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు అమ్మిశెట్టి రంగారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి మునుసూరు సుహాస్, సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరక విధానాలను విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడేపల్లి మండల ఏరియా కార్యదర్శి మునుసూరు సుహాస్, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు కాజా వెంకటేశ్వరరావు, అమ్మిశెట్టి రంగారావు, పల్లె కృష్ణ, బత్తుల సంసోను, టి బక్కిరెడ్డి, కంచర్ల జేమ్స్, అమ్మిశెట్టి రామారావు, అమ్మిశెట్టి సుధాకర్, అంబేద్కర్ యూత్ నాయకులు మారు మాక అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న పాలకులు

విశాలాంధ్ర-తుళ్ళూరు : రాజ్యాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖూనీ చేస్తున్నాయని తాడికొండ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు అన్నారు. శుక్రవారం తుళ్లూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ, సీపీఎం సంయుక్తంగా ప్రచార భేరి ర్యాలీ ప్రదర్శనగా తుళ్లూరులో నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను ప్రతి ఒక్కరూ ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రైవేటు రంగ సంస్థలకే మోదీ ప్రభుత్వం కట్టబెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఎం రాజధాని కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల పేదలకు పూట కూడా గడవని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. సీపీఐ నేతలు కాబోతు ఈశ్వరరావు, షేక్ నాగుల్ మీరావలి, కంభంపాటి దేవుని దయ, కోటా రత్నకుమారి, గుర్రంకొండ సత్యానందం, వరగాని వీరయ్య, భాష, నరసింహారావు, సీపీఎం నేతలు ఎం.భాగ్యరాజు, వి.వెంకటేశ్వరరావు, పేరం బాబురావు, ఎర్రమనేని శ్రీనివాసరావు, ఆంజనేయులు, షేక్ జానీ, నవీన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో: ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బీజేపీని సాగనపుదాం-దేశాన్ని కాపాడుకుందాం అని కోరుతూ ఈ నెల 14వ నుంచి 30వ తేదీ వరకు సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో జరిగే ప్రచార భేరి కార్యక్రమం శుక్రవారం మంగళగిరిలో ప్రారంభమైంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వామపక్ష నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రచార బేరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ, సీపీఎం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారులకు వచ్చిన మోదీ ప్రభుత్వం తమ రాజకీయ లబ్ది కోసం ప్రజల మధ్య మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ దేశ సంపదను దోచిపెడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ప్రజలంతా సమైక్యంగా ఉండి బీజేపీని సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏ.ప్రభాకర్, పి.నాగేశ్వరరావు, నందం బ్రహ్మేశ్వరరావు, చిన్ని సత్యనారాయణ, పంతగాని మరియదాసు, శ్రీనివాసరావు, ఆర్ధల వెంకట్రామయ్య, బత్తూరి మోహన్‌రావు, దొడ్డి ఈశ్వరరావు, ఉడతా శ్రీనివాసరావు, జాలాది నవీన్, వెంకటేశ్వరరావు, శివ, మణికంత, విజయేందర్ రావు, సీపీఎం సీనియర్ నాయకులు జేవీ రాఘవులు, ఎస్ఎస్ చేంగయ్య, వై.కమలాకర్, వీవీ జవహర్‌లాల్, ఎం.బాలాజి, పి.బాలకృష్ణ పాల్గొన్నారు.



తాడేపల్లిలో: కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక, నిరంకుశ విధానాలపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి నుంచి 30వ తేదీ వరకు జరిగే ప్రచార భేరి కార్యక్రమాన్ని పట్టణంలోని ప్రకాష్ నగర్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఎం పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారని అన్నారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర బాటలోనే పయనిస్తుందని అన్నారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంటయ్య, మానికొండ డాంగే, మునగాల రామారావు, శివ, బాషా, సీపీఎం నాయకులు కొట్టె కరుణాకరరావు, గాదె సుబ్బారెడ్డి, వేముల దుర్గారావు, సోలా ముత్యాలరావు, యనమాల బర్న బాస్, దొంతిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, వై.నరసింహారావు, సిహెచ్ దుర్గారావు, ఏసిపోగు శాస్త్రి, కట్టా మేరీ, నీరుడు దుర్గారావు, ఇసుకపల్లి ఇసాక్ పాల్గొన్నారు.

यूनियन बैंक Union Bank of India | **కొత్తపేట బ్రాంచి-64080,** హెచ్.నెం.12-12-83, ఓల్డ్‌క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు. ఫోన్ : 0863-2263445.

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 54/ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి-64080, గుంటూరు-522001 వారి నుండి యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద
ఋణగ్రహీత(లు) : 1) శ్రీ మాతంగి రత్నరావు, ఫ్లాట్ నెం.406, రంభా అపార్ట్‌మెంట్, 7/2 చంద్రమౌళీ నగర్, గుంటూరు-522007, 2) తనఖాదారు(లు): శ్రీ మాతంగి రత్నరావు, ఫ్లాట్ నెం.406, రంభా అపార్ట్‌మెంట్, 7/2 చంద్రమౌళీ నగర్, గుంటూరు-522007, 3) సహపూచీదారు/ హామీదారు(లు) : శ్రీమతి మాతంగి రత్నమణి, భర్త: మాతంగి రత్నరావు, ఫ్లాట్ నెం.406, రంభా అపార్ట్‌మెంట్, 7/2 చంద్రమౌళీ నగర్, గుంటూరు-522007.
అయ్యా / అమ్మా,
ఈ నోటీసులో ఉదహరించిన వ్యక్తుల హామీతో ఈ క్రింద ఉదహరించిన ఋణసౌకర్యములు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి(64080), గుంటూరు నుండి పొందియున్నారు.

క్ర.సం.	అకౌంట్ నెం.	సదుపాయము/ లోను	పరిమితి (లక్షల రూ.లో)	అప్పులు లో ఉండగా	ది.31-03-2023 నాటికి బకాయిసొమ్ము
1)	640806650000077	హౌసింగ్ లోన్	22.70	2017-18	రూ. 24,30,159.14

తనఖాపుంచబడిన ఈ క్రింది స్థిరాస్తి వివరములు :
గుంటూరు, పుచ్చలపల్లి సుందరయ్య నగర్, కొత్త ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, డి.నెం.238/బి1, 239/ఎ1, 239/బి, 240/బి, 242/ఎ,ఎ1, 242/బి, సమీప డోర్ నెం.2-159 నందు మొత్తం ఎ.4.00 సెంట్ల విస్తీర్ణములో 247 చ॥గ॥ లేదా 206.51 చ॥మీ॥ల విస్తీర్ణముగల ప్లాట్ నెం.14, 15 లోని స్థలమునకు హద్దులు : **తూర్పు:** 40 అడుగుల రోడ్డు, **దక్షిణం:** ఒంటెద్దు కోటిరెడ్డి, **పడమర:** జమ్ముల వెంకటరావు, ఫ్లాట్ నెం.16, **ఉత్తరం:** కలుగూరి శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం.14, ఎస్‌ఆర్‌ఐ రెసిడెన్సీ, 3వ అంతస్తు,ఫ్లాట్ నెం.301 (2 బెడ్ రూమ్‌లు), ఫ్లింత్ ఏరియా 715 చ॥అ॥ల విస్తీర్ణములో నిర్మించిన రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన యావదాస్తి. దీనికి హద్దులు : **తూర్పు:** శున్యాకాశము, **ఉత్తరం:** శున్యాకాశము, **పడమర:** ఉమ్మడి వరండా, మెట్ల మార్గము మరియు లిఫ్ట్, **దక్షిణం:** శున్యాకాశము. ఈ హద్దుల మధ్యగల అవిభాజ్యపు భాగమైన 30.875 చ॥గ॥లు లేదా 25.81 మీటర్ల విస్తీర్ణము మరియు 63 చ॥అ॥ల కార్ పార్కింగ్ స్థలము ఆస్తి.

మీరు ఋణమును/ సౌకర్యమును మరియు/ లేదా వాయిదాలలో/ వడ్డీని/కిందంటిని చెల్లించుటలో విఫలమైనందున ది.31-03-2023 న మీ ఖాతాను ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం యన్‌పిఏగా వర్గీకరించబడినది మరియు మీరందరూ ఉమ్మడిగా మరియు విడివిడిగా ది.31-03-2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.24,30,159.14 పై॥ (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ముప్పై వేల నూట యాభై తొమ్మిది రూపాయలు మరియు పైసలు పద్నాలుగు మాత్రము) మరియు తదుపరి వడ్డీ చెల్లించవలసియున్నది. పైన ఉదహరించిన చట్టమునందలి సెక్షన్ 13(2) ప్రకారము దిగువ సంతకందారు ది.03-04-2023 న డిమాండ్ నోటీసు జారీచేసినారు. కాని అది తిరిగివచ్చినది / ముట్టనందున ఈ పత్రికా ప్రకటన జారీచేయడమైనది. కావున మీ యావన్మందిని ఈ నోటీసు తేదీ నుండి 60 దినముల లోపల పైన సుదహరించిన మొత్తము మరియు వడ్డీ కలిపి చెల్లించవలసినదిగా కోరటమైనది. లేనియెడల బ్యాంకువారు బకాయి రాబట్టుకొను నిమిత్తము కోర్టువారి ప్రమేయములేకుండా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002 నందు ఈ క్రింద పేర్కొనబడిన వాటిలో ఒకటిగాని లేదా అంతకుమించిగాని చర్యలను తమ బ్యాంకుకు తనఖాపుంచిన ఆస్తులపై తీసుకొనుట అనివార్యమౌతుంది.(1) ఋణగ్రహీత తనఖాపుంచిన ఆస్తులను లీజుద్వారా గాని అద్దెకుఇవ్వుట ద్వారా గాని విక్రయించుట ద్వారా గాని బకాయి రాబట్టుకొనుటకు హక్కుభుక్తములతో స్వాధీనపరచుకొనుట. (2) ఋణగ్రహీత తనఖాపుంచిన ఆస్తులను లీజుద్వారా గాని అద్దెకుఇవ్వుట ద్వారా గాని విక్రయించుట ద్వారా గాని బకాయి రాబట్టుకొనుటకు మేనేజిమెంటును స్వాధీనపరచుకొనుట. 3) ఈ ఆస్తుల అధికారమును స్వాధీనపరచుకొన్న పిమ్మట వ్యవహారము చూచుటకు వ్యాపార లావాదేవీలు నడుపుటకు ఎవరినో ఒకరిని నియమించుటము 4) అంతేకాకుండా ఈ ఆస్తులపై ఆసక్తిగల వ్యక్తులను, మీకు ఋణపడిఉన్నవారిని లేదా ఋణపడి ఉండబోవు వారిని ఆ మొత్తములను బ్యాంకుకు చెల్లించవలసినదిగా కోరవచ్చును. ఈ నోటీసు దరిమిలాతనఖాపుంచిన పైనుదహరించిన ఆస్తులను బ్యాంకు వారి ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా విక్రయముద్వారా గాని లీజుకిచ్చుట లేదా ఇతరవిధములుగా గాని ఇతరులకు మీరు బదిలీచేయరాదు.ఈ ప్రక్రియలో అన్నివిధములైన ఖర్చులు మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు విక్రయార్జితములో నుండి సరుబాటుచేయబడును. ఒకవేళ విక్రయార్జితములు బ్యాంకువారి మొత్తము బకాయికి సరిపోనిచో 2002 సంవత్సరపు SARFAESI చట్టము 54 నందు ఉదహరించబడిన ప్రకారము నిల్వబాకీ వసూలు చేసుకొనుటకు తగిన చట్టబద్ధమైన చర్య తమ అందరిపై ఉమ్మడిగా మరియు విడివిడిగా తీసుకొనబడును. చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనల ప్రకారం తనఖాపుంచబడిన ఆస్తుల యొక్క బహిరంగ వేలము నోటీసు ప్రచురణకు ముందుగా గాని లేదా కొటేషన్లు ఆహ్వానించుటకు ముందుగా గాని లేదా టెండర్లను ప్రజల నుండి లేదా ప్రైవేట్ వ్యక్తుల నుండి ఒప్పందాల మేరకు స్వీకరించుటకు ముందుగా గాని ఆస్తులను బదిలీ చేయుటకు ముందుగా గాని, లీజుకు ముందుగా గాని, కేటాయించుటకు ముందుగా గాని, అమ్మకమునకు ముందుగా గాని బ్యాంకు వారికి మీరు చెల్లించవలసిన బకాయిలు మరియు బ్యాంకు వారిచే చెల్లించబడిన అన్ని కాస్ట్‌లు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు కలు పుకొని చెల్లించినట్లయితే మీ ఆస్తులను విడిపించుకొను హక్కు కలదు. ఈ నోటీసు బ్యాంకువారికి ప్రస్తుతము అమలు లోనున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగమువాటిల్లకుండా జారీచేయబడినది.

స్థలం : గుంటూరు | సం/- ఎజియమ్/చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
తేది : 12-04-2023 | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ఘనంగా అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో భారత స్వాతంత్ర్య సమర యోధుడు, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, దళిత, బలహీన వర్గాల వికాసానికి పాటు పడిన మహనేత డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పీవీ సురేష్ బాబు అధ్వర్యంలో శుక్రవారం వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు, పాలేపోగు బాల గురవయ్య, పి.నరసింహారావు, లాయర్ సిద్దయ్య, కట్టేంపూడి బార్నా రాంబాబు, మీసాల మురళీకృష్ణ, సౌదాగర్ జానీ భాష, పెమ్మసాని నాగేశ్వర్ రావు,పత్తి పూర్ణచంద్రరావు, కర్నాటి వెంకట రెడ్డి, ముత్తినేని ఏడుకొండలు, వజ్రాల కృష్ణారెడ్డి, రావుల మల్లేశ్వరరావు, రియల్టైట్ జానీ, గోల్డ్ కరీముల్ల, బత్తుల గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఆధ్వర్యంలో.. నరసరావుపేట రోడ్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ కె నాయుడు తదితరులు ఘన నివాళులర్పించారు.



మక్కెన ఆధ్వర్యంలో.. వినుకొండ పట్టణం కొత్తపేటలోని మాజీ ఎమ్మెల్యే మక్కెన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు నిర్వహించి నివాళులు అర్పించారు.

కారంపూడి: కులం,మతం లేని సమాజమే దృఢమైన భారతదేశాన్ని నిర్మిస్తుందని, అటువంటి దేశాన్ని నిర్మించాలనే లక్ష్యంతో అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా అన్నారు. శుక్రవారం భారతరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఇందిరానగర్‌కాలనీలోని సచివాలయం 2 వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు కూరాకుల వెంకటశివయ్య, మేకపోతు చినకోటిరెడ్డి, పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, సుభాని, మహిళాసమాఖ్య సంఘ నాయకురాలు ఏకె నాగమణి, మణి పాల్గొన్నారు.

సత్తెనపల్లి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సత్తెనపల్లి తాలూకా సెంటర్‌లోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన సీపీఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యుడు, నరిశేటి వేణుగోపాల్, సీపీఐ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి పి.యిర్మీయా, ఏఐటీయూసీ సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు, కంభాల శ్రీనివాస్, కట్టా శంకర్ తదితరులున్నారు.



సత్తెనపల్లి : న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా అంబేద్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని, సామాజిక మార్పునకు పునాదివేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం బాబా సాహెబ్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, అనంతరం తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడులో: మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో టీడీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, బెల్లంకొండ రామ్‌గోపాల్ రావు, రాష్ట్ర బీసీ నాయకులు మధిరాల గంగాధర్, ఎస్సీ సెల్ నాయకులు పాటిబండ్ల బాలయ్య, మద్దినేని సత్యం, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మాజీ ఉపసర్పంచ్ మస్తాన్ షరీఫ్, మాజీ ఎంపీటీసీ షేక్ ముంతాజ్, గంగినేని లీలావతి, తెలుగు యువత నాయకులు మక్కెన సాగర్, మైనార్టీ నాయకులు షేక్ రఫీ, మల్లికార్జునరావు, వెల్లలచెరువు సురేష్, గుంటుపల్లి కోటేశ్వరరావు, పగిడిపల్లి శ్రీనివాసరావు, గోగులపాటి కోటేశ్వరరావు, కంచర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో: బొల్లాపల్లి మండలం వెల్లటూరు సచివాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుక సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైల చిన్న వీరయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకయ్య, కజ్జయం లక్ష్మీనారాయణ, పంచాయతీ సెక్రెటరీ ధనలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లేశ్వరరావు, ఏఎన్ఎం ఉదయశ్రీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



చిలకలూరి పేట: అణగారిన వర్గాల మార్గదర్శకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ తెలిపారు. శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఎన్ఆర్‌టీ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు భగత్‌సింగ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చెంచయ్య, యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు: స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పొన్నూరు ఎమ్మార్వో శ్రీకాంత్ కేదార్నాథ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామకృష్ణ సీనియర్ అసిస్టెంట్ ఆనంద్ రావు వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం సాంబయ్య సంఘ సభ్యులు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

మతోన్మాద బీజేపీని సాగనంపుదాం..

ఘనంగా ప్రచార భేరి ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ: దేశంలో ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద విధానాలను కొనసాగి స్తున్న బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో చేపడుతున్న ప్రచార బేరి కార్యక్రమం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం వినుకొండలో ప్రారంభమైంది. తొలుత సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు నాయకత్వంలో శివయ్య స్తూపం నుండి పాదయాత్ర ప్రారంభమై పల్నాడు రోడ్‌లోని ఆర్టీసీ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని మతోన్మాద బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎదుర్కోవడంలో రాష్ట్రంలోని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రం ప్రకటించిన హామీలను సాధించుకోవడంలో జగన్‌కు చిత్తశుద్ధి లేదని మారుతి అన్నారు పదేపదే ఢిల్లీ పర్యటనలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి పర్యటన వివరాలను ప్రజలకు తెలపడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నాడంటూ మారుతి ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి పాలకులు దేశవ్యాప్తంగా అరాచక పాలన కొనసాగిస్తున్నారన్ని ఇటువంటి ప్రభుత్వాలకు భూస్థాపితం చేయాల్సిన అవసరం ఉందని మారుతి అన్నారు. సభలో సీపీఐ పట్టణ కార్యదర్శి బొంకురి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నరేంద్ర మోదీ పాలన మోసాల పుట్టగా పేర్కొన్నారు. నోట్ల రద్దు పేరుతో ప్రజలను నమ్మించి పెద్ద మొత్తంలో నల్లధనాన్ని కార్పోరేట్ శక్తులకు కూడా పెట్టేందుకు మోవా ప్రయత్నించారని ఇటువంటి మోసగాళ్లను ఓడించేందుకు ప్రజలు సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సభలో సిపిఐ సీనియర్ నాయకులు పటాన్ లాల్ ఖాన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, సిపిఐ వినుకొండ మండల కార్యదర్శి భూదాల సాగర్, నూజెండ్ల మండల కార్యదర్శి ఏ పవన్ కుమార్, మల్లికార్జునరావు, సిపిఎం జిల్లా నాయకులు కే. హనుమంత రెడ్డి, కే శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

నరసరావుపేట : రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన చేస్తున్న బీజేపీని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు డి.శివ కుమారి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సీపీఐ కార్యాలయం నుంచి బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు వామపక్షాల అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 30 వరకు నరసరావుపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మోదీని గద్దె దింపండి-దేశాన్ని కాపాడండి అనే ప్రచార బేరి కార్యక్రమం సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ, నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దళితులు మైనారిటీలపై దాడులు పెరిగాయని, సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువకులను మోసం చేసారని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు భారీగా పెంచారని, దేశ సంపద మొత్తం ఆదాని, అంబానీ చేతిలో పెడుతున్నారన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, నాయకులు ఉప్పలపాటి రంగయ్య, గుండాల హర్ష, తాటికొండ నాగేశ్వరరావు, రమణయ్య, శ్రీకాంత్, బ్రహ్మయ్య, తాడికొండ శీను, గౌస్, నారాయణ, స్వామి, కృష్ణ, సూరి, చంద్రబాబు, సద్దాం హుస్సేన్, సీపీఎం నాయకులు ఎస్కే సిలార్, ఆంజనేయులు, రబ్బాని, బోసు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడు రూరల్: అచ్చంపేటలో శుక్రవారం సిపిఐ, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి ఏ మధుబాబు, కోటేశ్వరరావు, ప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిని ఆశీర్వాదం, బీసీ సెల్ నాయకులు నల్ల మేకల వెంకటేశ్వరరావు, మొక్కపాటి గిరిబాబు, గంధం కోటేశ్వరరావు, థామస్, కాసులు దెబ్బయ్య, వెంకయ్య మహిళా కార్యదర్శి అనుపుకల తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు.

అమరావతి: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార భేరి పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఐ, సిపిఎం ప్రజా పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా నాయకులు బైరాపట్నం రామకృష్ణ, పెద్దకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. అమరావతిలో ప్రచార కార్యక్రమంలో భాగంగా దేశ్ బచావో ప్రైవేటీకరణ హటావో నినాదం తొకుడినవాల్ పోస్టులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు శరణం విజయ్, కారంపూడి చెన్నకేశవరావు బి వేదాంతం, సింగోతి లక్ష్మణ్, గాలం సాంబశివరావు, సుబ్బయ్య, అంజి, యుగంధర్ పాల్గొన్నారు.

అమరావతి: దేశ ప్రధాని దానికి అనుగుణంగా పరిపాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఎండగట్టేందుకు సిపిఐ, సిపిఎం నిర్వహించే ప్రచార భేరి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని సిపిఐ నియోజవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, సిపిఎం ప్రాంత కార్యదర్శి బి సూరిబాబులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన అమరావతిలోని శుక్రవారం సత్తెనపల్లి క్రాస్ రోడ్ వద్ద బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా అమరావతిలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ సిపిఐ జండా ఊపి ప్రచార పాదయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బెజ్జం వేదాంతం, సింగోతి లక్ష్మణ్, గాలం సాంబశివరావు, మల్ల కోటయ్య, ఆవుల ఏసు, టి అంజి, జె యుగంధర్, యం రాంబాబు, తోట ఆంజనేయులు, సొంగ రాయప్ప, సిపిఎం నాయకులు మొహిద వెకటెశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈపూరులో: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల వారు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగాన్ని రూపొందించారని చైతన్య గోదావరి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ఏ.రమణారావు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రంథాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రమణారావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈపూరు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ కుడికాలువకు సాగునీరు విడుదల చేయాలి: ముప్పాళ్ల

విశాలాంధ్ర-నరసరావుపేట : నాగార్జునసాగర్ కుడికాలువకు సాగునీరు నిలిపివేయడం వల్ల చేతికొస్తున్న పంటలు నిలువునా ఎండిపోయి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రైతులను ఆదుకునేందుకు, పంటలను కాపాడేందుకు 20 నుంచి 22 రోజులపాటు సాగర్ కాలువలకు సాగునీరు విడుదల చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరసరావుపేటలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సాగర్ కుడి కాలువ కింద 57వ మైలు వరకు 60 వేల హెక్టార్లలో మిర్చి, 19 వేల హెక్టార్లలో వరి, 14 వేల హెక్టార్లలో మొక్కజొన్న పంటలను రైతులు సాగు చేస్తున్నారని ఈ పంటలకు మూడు తడులు సాగునీరు అందిస్తేనే చేతి కొస్తాయని వెంటనే సాగునీరు విడుదల చేయాలని ముప్పాళ్ళ నీటిపారుదల శాఖ అధికారులను కోరారు. కుడికాలువ పరిధిలో ఇప్పటికే అధికంగా తాగునీటిని వాడుకోవటం జరిగిందనే నెపంతో తెలంగాణ అధికారులు సాగర్ కుడికాలువకు నీటిని నిలుపుదల చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారుల అలసత్వమే కారణమని అన్నారు. అధికారుల అలసత్వం రైతులకు శాపంగా మారిందని ఏది ఏమైనా సాగర్ కుడి కాలు రైతులకు వెంటనే సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై ఉందన్నారు. సాగర్ కాలువలకు వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పలపాటి రంగయ్య, పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ పాల్గొన్నారు.

ఎస్ఎస్పీ ఎస్ఈకి వినతిపత్రం అందజేస్తాం..

సాగర్ కుడికాలువకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరుతూ శనివారం నరసరావుపేట పట్టణ పరిధిలోని ఎస్ఎస్పీ కార్యాలయంలో ఎస్ఈని కలసి సీపీఐ ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేస్తారని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొనాలని కోరారు.

రొంపిచర్లలో: మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ సచివాలయాలలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన వేడుకలలో ఎంపీపీ గద్దం బాలనాగమ్మ, జడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి, ఎండీఓ కె.మ్యాథ్యూబాబు, స్థానిక సుబ్బారెడ్డికాలనీలో జరిగిన వేడుకల్లో ఎస్ఐ సురేష్, గ్రామ సర్పంచ్ తిప్పగుడిశ జయమ్మ, పల్నాడు జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు పడాల శివారెడ్డి, స్థానిక చెరువుకట్ట సెంటర్లో బీసీ సంక్షేమ సంఘం, మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సరికొండ తిమ్మరాజు, మండల అధ్యక్షుడు గాలి సాంబశివరావు, మాలమహానాడు నాయకులు దొప్పలపూడి దిబ్బయ్య పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక గ్రామసచివాలయంలో జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిప్పగుడిశ జయమ్మ, వీఆర్ఓ పడాల సుబ్బారెడ్డి, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు, జలజీవన్ మిషన్ డీడబ్ల్యు ఎస్‌సీ రమేష్, మండల కో-ఆర్డినేటర్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు. తురుమెళ్ళ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మక్కెన పుట్టయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని నల్లగార్లపాడు, మాచవరం, మర్రిచెట్టుపాలెం గ్రామాలలో డీబీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.అంకారావు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలో నల్లగార్లపాడు గ్రామంలో గల మాలపల్లెకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంబేద్కర్ నగర్‌గా నామకరణం చేసినట్లు తహశీల్దార్ అంకారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీబీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గోదా రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నకరికల్లు : మండల కేంద్రమైన నకరికల్లులో బలహీనవర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో సమన్యాయం కోసం అతి పెద్ద రాజ్యాంగాన్ని నిర్మించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. నిమ్నవర్గాల కటిక చీకట్లను చీల్చి వెలుగులను తెచ్చిన ఘనత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. అలాంటి మహోన్నమైన వ్యక్తిగా ఒక శక్తిగా ఎదిగిన మహానుభావుడిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు బలహీన వర్గాల ఐక్యవేదిక నాయకులు చెట్టు వెంకటేశ్వర్లు, మల్లికార్జున్‌రావు, వల్లబోతుల తుమ్మలయ్య, గుత్తికొండ చిన్న సైదా, అల్లాభక్షు, షేక్.మాదాల నాగూర్, యామర్తి రాము, నాగేశ్వరరావు, మస్తాన్‌వలి, వీరాంజనేయులు, మణి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం

విశాలాంధ్ర-మాచర్ల : ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని సీపీఐ, సీపీఎం నాయకులు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్కు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఐ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బీజేపీని గద్దె దించుదాం-దేశాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు జీవనం కష్టతరంగా మారిందని, దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉన్న ప్రభుత్వరంగ పరిశ్రమలను కార్పొరేట్ శక్తులైన అనిల్, ఆదానిలకు దోచి పెట్టడమే లక్ష్యంగా ప్రధాని మోడీ పాలన సాగుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు ఏమయ్యాయో మోడీ సమాధానం చెప్పాలన్నారు. ఎందరో తెలుగువారి ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను మోడీ ప్రైవేటీకరణకు పాల్పడటం దుర్మార్గం అన్నారు. మోడీ నిరంకుశ పాలనకు చమర గీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, ప్రజలను అన్ని రకాలుగా మేలుకొల్పేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి నుంచి ఈ నెల 30 వరకు సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రచార బేరి కార్యక్రమాన్ని విజయవంతమయ్యేలా ప్రజా సంఘాలు, ప్రజలు, కార్మికులు పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు, సీపీఎం డివిజన్ నాయకులు బండ్ల మహేష్, ఎన్.లక్ష్మయ్య, మంజుల లక్ష్మయ్య, వెనకంటి చిన్న రామయోగి, కొమ్మురాజు, నర్రా రంగస్వామి, కందుకూరి కిరణ్, విజయవాడ శ్రీను, ఆకుల అమరయ్య, గురులింగం, అల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లి: ప్రజా వ్యతిరేక నిరంకుశ బిజెపిని ఇంటికి సాగనంపుదాం దేశాన్ని కాపాడు కుందాం మని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం పార్టీ శ్రేణులు సిపిఐ కార్యాలయం నుండి బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి హుస్సేన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మందపాటి రమణారెడ్డి, ఎం శ్రీనివాసరెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, టి.సత్య నారాయణ, వి.వెంకటరెడ్డి. కే.వెంకటరావు, సైదా నరసింహారావు, ఎం సర్వయ్య, రాజ శేఖర్, ఏలియా, ఎల్ శాంతి, కోటేశ్వరరావు, అన్నపరెడ్డి, పిచ్చయ్య, సిపిఎం నాయకులు ఆంజనేయరాజు, రైతు సంఘం నాయకులు కోలా నవజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లి: మోడీని గద్దె దింపండి దేశాన్ని కాపాడండి అని సిపిఐ ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి పేర్కొన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలను ఎండకట్టేందుకు ఏప్రిల్ 14 నుండి 30 వరకు సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార బేరి కార్యక్రమం పోస్టర్ను స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఉభయ కమ్యూనిస్టు నేతలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సానుభూతిపరులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉభయ కమ్యూనిస్టు నేతలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెదకూరపాడు : దేశంలో మతోన్మాదంతో కరాలనృత్యం చేస్తున్న బీజేపీని తరిమికొట్టాలని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్లూరులో శుక్రవారం సీపీఐ రాష్ట్ర పిలుపుమేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు కంచర్ల రాజబాబు మాట్లాడుతూ ఈనాటి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏకపక్ష నియంతృత్వ విధానాలు అవలంబిస్తూ దుర్మార్గమైన చర్యలు చేపడుతుందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం దేశాన్ని ఏలుతుందన్నారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ మతోన్మాద పార్టీని ప్రజలు తరిమికొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. నేటి యువత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు సీపీఐ ప్రచార బేరి పోరుబాట పిలుపులో భాగంగా కార్మికులు, కర్షకులు కలసి ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రోసూరు, అచ్చంపేట మండల కేంద్రాలలో సీపీఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కి పూలమాలవేసి సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చల్లపల్లి పొనయ్య, దొడ్డ రాజు, రతన్ రాజు, రవికుమార్, రాజు, సైదులు, రామారావు, కోటేశ్వరరావు, పోతుగంటి నాగేశ్వరరావు, కారంపూడి చెన్నకేశవ, మధుబాబు, ప్రసాదు, నాగరాజు, యాదగిరి, పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

తెనాలి : పట్టణ నియోజకవర్గంలో భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం విస్తృతంగా నిర్వహించారు. పట్టణంలో అంబేద్కర్ పతాకాలతో సంస్థలు ర్యాలీలు నిర్వహించారు. తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పట్టణంలో, గ్రామాలలో జయంతి వేడుకలలో పాల్గొన్నారు. తెనాలి రైల్వేస్టేషన్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. శివకుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలకు అణుగుణంగా పరిపాలన సాగిస్తున్నామని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళే క్రమంలో తామంతా ముందుంటామని తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె మాట్లాడుతూ స్త్రీ స్వాతంత్ర్యం, స్త్రీ ఓటు హక్కు, విద్యాచట్టం, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల జీవన విధానాల మార్పుకు అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, వార్డు కౌన్సిలర్లు, ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ఐకమత్యంగా కృషి చేద్దాం...

విశాలాంధ్ర-శావల్యాపురం: గ్రామాభివృద్ధి కోరకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు ఐక్యమత్యంగా ముందుకు నడుద్దామని వేల్పూరు సర్పంచ్ రంతు శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించారు. ఈసందర్భంగా వార్డు సభ్యుల సమక్షంలో గ్రామస్థుల సమస్యలు వివరిస్తూ అభివృద్ధి పనులకు సూచనలిచ్చారు. మండలంలోని వేల్పూరులో పంచాయతీ కార్యదర్శి కోమటినేని అశోక్ చౌదరి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిధుల విడుదలను బట్టి పనులు చేపడతామని అందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, గ్రామస్తులు తుమాటి కబ్బారావు, ముండ్రు రాఘవరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి: మంగళగిరి నగర పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ, సిపిఎం, వైసిపి, టిడిపి, జనసేన నాయకులు, పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మహనీయుని ఆశయాలు కొనసాగించాలని కొనియాడారు.

అంబేద్కర్ అవార్డు అందుకున్న జర్నలిస్టు సుబ్బారావు

విశాలాంధ్ర, తెనాలి : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం తెనాలిలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిర్వహణలో టాలెంట్ ఎక్స్‌ప్రెస్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మేకల సుబ్బారావుకు అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు 2023ను కనపర్తి రత్నాకర్ అందజేశారు. ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు మంచికలపూడి రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి దేశానికి దిక్సూచి అయిన అంబేద్కర్ పేరున అవార్డు ప్రధానోత్సం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, దీనిని ప్రతిఏటా కొనసాగించేందుకు పూర్తి స్థాయి సహకారం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా సుబ్బారావును జర్నలిస్టులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు కనపర్తి బెన్హర్, ఫెడరేషన్ డివిజన్ కార్యదర్శి దొండపాటి కోటేశ్వరరావు, ప్రకాషరావు, దేవరపల్లి నాగరాజు, దాసరి వెంకటేశ్వరరావు, మునిపల్లి శ్రీకాంత్ చొప్పవరపు చంద్రశేఖర్లు సుబ్బారావును అభినందించారు.

మహరాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఐ.పి.నెం. 12/2023

బిట్వీన్ :
కొండబోయిన నాగదుర్గారావు - పిటీషనర్
మరియు
1. మాదాసు కొండ మరియు 5మంది ఇతరులు - రెస్పాండెంట్స్ టు

ఆర్ 1 : మాదాసు కొండ, భర్త రాధ, ఆర్/ఓ, డోర్ నెం.1-461/2, చెన్నకేశవస్వామి గుడి వెనుక, మాచర్ల టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా. సెల్ : 9705792655.
ఆర్ 2 : అవ్వస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్ సి.హెచ్. అచ్యుత్, ఒ/ఓ, డోర్ నెం.14, ఐసిఐసిఐ బ్యాంక్ పై అంతస్తు, 1-323, శ్రీశైలం రోడ్డు, శాంతినగర్, మాచర్ల - 522426, పల్నాడుజిల్లా. ఏజెంట్ సెల్ : 9154580523, ఆఫీస్ ల్యాండ్‌లైన్ నెం. 0875-4400008.
ఆర్ 3 : బాను శ్రీను, తండ్రి నరసింహారావు, ఆర్/ఓ. పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా, సెల్ : 8374667573.
ఆర్ 4 : తల్లా మణి, తండ్రి పాపయ్య, ఆర్/ఓ శివాలయం వీధి, మాచర్ల, పల్నాడు జిల్లా. సెల్ : 6281328560.
ఆర్ 5 : బొమ్మరబోయిన రాంబాబు, తండ్రి పుల్లయ్య, ఆర్/ఓ వార్డు నెం.23, సోమిరెడ్డి బజార్, మాచర్ల, పల్నాడు జిల్లా - 522426. సెల్: 8185934097.
ఆర్ 6 : అఫీషియల్ రిసీవర్, గుంటూరుజిల్లా, జిల్లా కోర్టు బిల్డింగ్స్, గుంటూరు.

పై కోర్టులో పిటీషనర్ మీపై ఇన్‌సాల్వెంటు పిటీషన్‌ను దాఖలు చేసి మీకు నోటీసులు పంపినను మీకు ముట్టియుండనందున నోటీసు నిమిత్తం ది. 17-04-2023వ తేదీన వాయిదా రోజు ఉదయం గం. 10.30నిలకు పైకోర్టువారి ఎదుట హాజరై ఆరోపణలు ఉన్నయెడల తెలుపుకొనగలరు.
వాయిదా తేది : 17-04-2023

ఎం. భానుప్రసాద్, అడ్వకేట్, గుంటూరు
జి. సురేష్, అడ్వకేట్, గుంటూరు
కె. నాగలక్ష్మి, అడ్వకేట్, గురజాల

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

విశాలాంధ్ర-పర్చూరు: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు బొమ్మల సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ప్రజాసంఘాలు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్, జిల్లా వైసీపీ అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ, ప్రాంతీయ సమన్వయకర్తలు బీదా మస్తాన్‌రావు, భూమన కరుణా కరరెడ్డి, జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాటుకూరి బాబురావు, నాయకులు జంగా అనిల్, కూరాకుల ఇస్సాకు, తులసి నాగమణి, బిరుదు నాగేంద్రమ్మ, కోటా శ్రీనివాసరావు, కొప్పుల విజయకుమార్ ఉన్నారు. పర్చూరుకు చెందిన ఎల్‌పిటీ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నలిగల కిషోర్, వడ్డిముక్కల అబ్రహాం, కంభం మార్క్ దేవరపల్లి బుజ్జి ఉన్నారు. యూత్ సభ్యులు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ ఆధ్వర్యంలో నాయకులు నివాళులు అర్పించారు. షేక్ షంషుద్దీన్, కోడూరి శేషబ్రహ్మాచారి ఉన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించిన వారిలో నరిశెట్టి ఆచార్యులు, బండి శంకరయ్య, చినదాసు, ఏసోబు, వెంకయ్య ఉన్నారు.

కొల్లూరు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని కొల్లూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళి అర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని వివిధ పార్టీ నాయకులు కోరారు. కుల నిర్మూలన అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు. మాజీ ఎంపీపీ కనకాల మధుసూధన ప్రసాద్, కొల్లూరు వై సర్పంచి దూళిపూడి కృష్ణ, కొల్లూరు మండల టిడిపి అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, వైసీపీ నాయకులు జడ్పీటిసి చప్పరి సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు బొల్లా నవరత్నం బావిరెడ్డి వెంకట్రామయ్య వైసీపీ నాయకులు కమ్మెల సాంబశివరావు, గంటా శివరంగారావు పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు

అద్దంకి : భారత నవ నిర్మాణానికి, కుల రహిత సమాజానికి అంబేద్కర్ చేసిన కృషి అనిర్వచనీయమని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మహాత్మ జ్యోతిరావుపూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమలంలో ఎమ్మెల్యే పాల్గొని బంగ్లారోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని కష్టపడి ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

అద్దంకి: భారత రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బంగ్లారోడ్డు కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు కెఎల్‌డి.ప్రసాద్, సీపీఐ అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి తుమ్మల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



భట్టిప్రోలు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీపీఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బందారు శ్రీనివాసరావు అన్నారు. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని పాలక ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు వి. శ్రీనివాస్, కోన సత్యనారాయణ, అమ్రేష్, ముద్దు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం మండలంలోని ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెల్లటూరు గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మోటూరు పుణ్య శ్రీనివాసరావు, వాకా వెంకటనారాయణ, బొజ్జా రవి, డొక్కా రామస్వామి, నీలా శ్రీను, మోజేష్, తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపట్టానికి ఎంపిపి డి. లలితకుమారి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల తహాశీల్దార్ ఎంఎల్ శ్రావణ్‌కుమార్ , ఎంపిడిఓ జి. చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతీ కార్యాలయం, అద్దేపల్లి గల అంబేద్కర్ విగ్రహాలకు గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి పూలమాలలు వేశారు. ఉపసర్పంచ్ బుర్లె రాంప్రసాద్, కె. సుందరరావు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. వైసిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు కె. పిచ్చయ్యశాస్త్రి, జి. చినబుజ్జి, పప్పుల అరణ్‌శాస్త్రి, శ్రీను, తన్నీరు కోటయ్య పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ



విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని యారంవారి పాలెం గ్రామంలో గ్రామస్తులు యూత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కోన రఘుపతి, అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ చార్వాక, పారిశ్రామికవేత్త దళిత యూత్ ఐకాన్ కాటి విజయ్ (ఆర్మీ విజయ్‌)లు, మోపర్తి జాన్, ఎంపీపీ యారం వనజ, జడ్పీటీసీ వేణుగోపాల్‌రెడ్డి, మందపాటి పరమానందకుమార్‌లు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభకు ఆహ్వానం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్

విశాలాంధ్ర - బాపట్ల : ఆగస్టులో జరగనున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభకు ఆహ్వానం తెలుపుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ తెలిపారు. బాపట్ల జిల్లా సీపీఐ కార్యాలయంలో గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమావేశం జిల్లా నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆవుల శేఖర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఘనంగా జరిపేందుకు ప్రణాళిక చేశామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీల పట్ల సవతి తల్లి ప్రేమను వలక పోస్తూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విధంగా మోదీ,జగన్‌లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. కేంద్ర బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు సక్రమంగా కేటాయించటం లేదన్నారు. అదేవిధంగా ఉపాధి కూలీలకు 100 రోజులు పని కల్పించకపోగా పనిచేసే ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించడంలో పూర్తి వైఫల్యం చెందారని మండిపడ్డారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకట్రావు మాట్లాడుతూ గ్రామ మండలాల్లో సంఘం శాఖలను ఏర్పాటు చేసి సభ్యత్వాలు, మహాసభలను, సంఘంను బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగర కొండ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘానికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు మాట్లాడుతూ హక్కుల కోసం నిరంతరం పోరాటాలే శరణ్యం అని పేదలకు సాగు భూమి పంపిణీ చేయాలని పిలుపు నిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా అద్దంకి నాగేశ్వరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జెల్ది భాగ్య శ్రీధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సభలో 13 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన : ఎంపీ

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన అమలవుతుందని రాజ్యసభ్య సభ్యులు, వైసీపీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ తెలిపారు. అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంలో శుక్రవారం పర్చూరు నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో వైసీపీని పటిష్టం చేయటానికి ప్రజాప్రతినిధులు త్రికరణశుద్ధితో కృషి చేయాలన్నారు. పర్చూరు నియోజకవర్గం రాజకీయంగా చైతన్యవంతమైనదని వెంకటరమణ తెలిపారు. సమావేశానికి అధ్యక్షతన వహించిన ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ గ్రామాలలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, పంటలకు 30 వేల ఎకరాల్లో సాగునీటిని అందించామని, పార్టీ బలోపేతానికి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ప్రాంతీయ సమన్వయకర్తలు బీదా మస్తాన్‌రావు, భూమన కరుణాకరరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు చుండూరి రవిబాబు, మార్కెటింగ్, సహకార శాఖ ప్రభుత్వ సలహాదారుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు జిల్లాలో వాడ వాడలా ఘనంగా జరిగాయి. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, దళిత సంఘాలు గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. యువత డీజే పాటలతో డెస్ కోడ్‌తో ర్యాలీలు నిర్వహించి నినాదాలు చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ బాపట్లలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్, డీఆర్వో లక్ష్మిశివజ్యోతిలు రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వేరువేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, టీడీపీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మలు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీలు నిర్వహించి అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

యద్దనపూడిలో: అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని యద్దనపూడి, గన్నవరం, అనంతవరం, పూనూరు పోలూరు, జాగర్లమూడి చింతపల్లిపాడ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశసాధనకు కృషి చేయాలని అన్నారు. అనంతరం ఇంకొల్లు జరిగే జై భీమ్ జై తెలుగు దేశం కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి తరలి వెళ్ళినారు. మండల నాయకులు నల్లాపనేని రంగ చౌదరి కనపర్తి నాగేశ్వరరావు గుదే తారక రామారావు కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్, ఈరపనేని వాసు తదితరులు పాల్గొన్నారు.

బల్లికురవలో: స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద బల్లికురవ మండలం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య,ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఎంపీడీవో,సిహెచ్ కృష్ణ పంచాయతీరాజ్ హనుమంత రావు, సర్పంచులు ధూళిపాళ్ల బుల్లి రామయ్య,పసల అంజలి నాగేశ్వరరావు,బందారు వెంకాయమ్మ గురవయ్య,జూపల్లి రాఘవరావు,మెడ జయలక్ష్మి మండల కో ఆప్షన్ సభ్యులు శ్రీనువలి తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెంలో : ప్రపంచ మేధావి మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహనికి అధ్యక్షులు ప్రతి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం సభ్యులు గొడవర్తి రామకృష్ణ, పొన్నూరు కిషోర్, పేర్ల సుమన్, వైఎస్సార్ సీపీ యస్ సి రాష్ట్ర యూత్ కార్యదర్శి బొల్లాపల్లి బెంజిమన్, చుందూరు నాగంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జె.పంగులూరులో.. పంగులూరు గ్రామ సచివాలయంలో మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమం సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం జడ్పిటిసి రాయిణి ప్రమీల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, జడ్పిటిసి రాయిణి ప్రమీల, ఎంపీపీ తేళ్ల నాగమ్మ ,ఎంపీటీసీ నూతలపాటి రాములు, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిణి వెంకటసుబ్బారావు, వైసీపీ నాయకులు గుడిపూడి రామారావు, కోఆప్షన్ సభ్యులు కాశిం తదితరులున్నారు.

రేపల్లె నియోజకవర్గంలో.. బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందించాలనేది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయమని పట్టణ సిఐ విజయ చంద్ర అన్నారు. భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ అబ్దుల్ రజాక్ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో : బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్లు తహశీల్దార్ మల్లికార్జునరావు తెలిపారు.

అసమానతలను పతనం చేయటమే అంబేద్కర్ లక్ష్యం

విశాలాంధ్ర -బాపట్ల టౌన్ : భారతదేశంలో మన శృతి మూలాలను చెరిపేయడమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయమని నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు, పలు సేవా సంస్థల యాజమాన్యాలు పేర్కొన్నాయి. శుక్రవారం బాపట్ల పట్టణంలో వాడవాడలా బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమాజం అధ్యక్షులు దగ్గు మల్లీ కిరణ్ కుమార్ నేతృత్వంలో బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద గల విగ్రహానికి, జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఎంప్లాయిస్ అసోసియేషన్, బీఎస్పీ పార్టీ అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు అనుగుణంగా పనిచేసి మన స్మృతిని రూపుమాపుతామని పిలుపు నిచ్చారు. అదేవిధంగా బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి బైక్ ర్యాలీ భారీ ర్యాలీని నిర్వహించి నిర్వహించి నియోజకవర్గంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలన్నిటికీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే తెలుగుదేశం పార్టీ బాపట్ల ఇంచార్జ్ వేగేస్ నరేంద్ర వర్మ నేతృతంలో బైకు కారు ర్యాలీలను నిర్వహించి నియోజకవర్గంలోని మూడు మండలాలలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంజిబాబు నేతృత్వంలో భారీ ర్యాలీని నిర్వహించి రాజ్యాంగ నిర్మాత, దళిత పీడిత ఆశా కిరణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి నా మన వెంకట శివన్నారాయణ నేతృత్వంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయం నందు వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలకు జనసేన పార్టీ పనిచేస్తుందని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేదల పక్షపాతి అని పేర్కొన్నారు. అలాగే దగ్గుమలివారిపాలెం పెద్దలు దగ్గు మల్లీ కెనడి, వెంకటస్వామి, స్టాలిన్, కమల్, ఆర్మీ విజయ్ నేతృతంలో భారీ బైక్ ర్యాలీని 2500 మంది యూత్ తో పట్టణంలో సందడిని చేశారు. కెనడి మాట్లాడుతూ భారతదేశంలో రెండే రెండు వర్గాలు ఉన్నాయని అవి పేద ధనిక అనే తప్ప కుల వ్యవస్థకు స్థానం లేదని నొక్కి వక్కాణించి చెప్పిన మహనీయుడు సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అదేవిధంగా పట్టణములోని టీచర్స్ కాలనీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ, మూర్తి రక్షణ నగర్ ప్రాంతాల్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా 20వేల మందికి అన్నం సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించి అంబేద్కర్ స్ఫూర్తితో భవిష్యత్తులో మా పిల్లలకు ఉన్నత విద్యాభ్యాసంను నేర్పిస్తామని బాపట్ల మండలం గోపపురం గ్రామ ఎంపీటీసీ పి.సుజాత, సుబ్బారావు దంపతులు తెలియజేశారు. అంబేద్కర్ అభిమానులు జయరావు, గద్దం ఏలియా, లక్ష్మి, కొచ్చర్ల వినయ్ రాజు, ధోని పూడి దేవరాజ్, రవిబాబు పాల్గొన్నారు.

- దళిత జర్నలిస్ట్ అసోసియన్ ఆధ్వర్యంలో ...

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి దళిత జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు జి.సువర్ణ కుమార్, సెక్రటరీ కె.ప్రశాంత్, ట్రెజరీ సి హెచ్ దాసు, కెరవి డి.రాజా అంబేద్కర్, చెల్లి అశోక్ కుమార్, కె రాజు, స్టాలిన్, ఏ.రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

- వీసీకే పార్టీ ఆధ్వర్యంలో

విసికె పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రేగుల గద్ద చంద్రశేఖర్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.జె విద్యాసాగర్ మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను, వారు చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని ముందుకు నడవాలని తెలియజేశారు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి కొమ్మ తోటి మణికుమార్, బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి సలగల చంటిబాబు, చిలకలూరి పేట ఇన్చార్జి వంజా జాన్ ముత్తయ్య, బాపట్ల నియోజకవర్గ ఉప్పాల వెంకటేశ్వర్లు, బాపట్ల పట్టణ అధ్యక్షులు జోగి సురేష్బాబు, పట్టణ ముఖ్య కార్యదర్శి, మహిళా విభాగం అధ్యక్షురాలు దాసరి లక్ష్మి, విసికె పార్టీ నాయకులు, టీ రమేష్,కట్టా బుజ్జి, కనపర్తి అంకినీడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

- కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో 14వ తేదీన సాయంత్రం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్య క్రమానికి విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.జె. విద్యాసాగర్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ ఆలోచన విధానాలు ఆశయాలు గురించి ప్రసంగించారు. విసికె పార్టీ జిల్లా నాయకులు చంద్ర శేఖర్ చంటి బాబు లక్ష్మి డేవిడ్ మాస్టారు, శ్యామ్ మాస్టారు, గ్రామ పెద్దలు అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు.

- బాపట్ల మండలం ములపాలెం పంచాయతీలో ఉపాధి హామీ పనులు చేసే కార్మికులతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి డ్వామా పిడి శంకర్ నాయక్ గ్రామ సర్పంచ్ బొలిమేర అనిల్ కుమార్‌లు పూలమాలలు నివాళులర్పించారు.

- బాపట్ల టౌన్ ఒకటో వార్డు క్రిస్టియన్ పేటలో పేర్లి సునిల్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి కాలేజీ చైర్మన్ పేర్లి సునీల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక అసమాన తల మీద అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మానవతావాది జయంతి జరుపుకోవటం శుభపరిణామమన్నారు.

ఉన్నత స్థితికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : విద్యార్థులు ఉన్నతి స్థితికి చేరుకునే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని గుంటూరు జిల్లా ఫారెస్ట్ అధికారి బి విజయ్ కుమార్ సూచించారు. పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఎస్ సి బాలుర వసతి గృహంలో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం హాస్టల్ విద్యార్థులకు సొసైటీ ద్వార భోజన ప్లేట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నత స్థితిలో ఉండి అధికారం చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి గతంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ లో చదివిన వారే అన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి విద్యలో ముందుకు సాగాలని సమాజానికి మంచి పేరు తీసుకురావటానికి కృషి చేయాలని కోరారు. తమ సొసైటీ ద్వారా విద్యార్థులకు సేవ చేయాలని దృక్పథంతో ప్లేట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. సంస్థ ప్రతినిధి జి సురేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యనభ్యసిస్తున్న సమయంలో అంబేద్కర్ పడిన కష్టాన్ని శ్రమను గుర్తించి ముందుకు సాగాలని కోరారు. వీటిని ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతినిధి డాక్టర్ కే వసంతరావు మాట్లాడుతూ తీర ప్రాంతంలో రెక్కల కష్టం మీద బతికేవారు ఎక్కువగా ఉంటారన్నారు.

అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - చీరాల : న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా,రాజకీయ వేత్తగా,రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా అంబేద్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని అన్నారు.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ముక్కోణపు పార్కులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో షేక్ జిలాని బాషా,షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ ఇబ్రహీం,షేక్ సమ్మద్,సయ్యద్ అష్ఫల్, షఫీఫుల్లా, ప్రసాద్, విక్టర్ పాల్గొన్నారు.

- జనసేన ఆధ్వర్యంలో

అంబేద్కర్ ఆశయాలను జనసేన పార్టీ ముందుకు తీసుకువెళుతుందని, రాష్ట్రంలో నడుస్తున్న రాక్షస పాలన అంతమొందించే వరకు జనసేన పార్టీ కృషి చేస్తుందని ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ అన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్ పాలవలస శ్రీనివాస్,ఎరిచర్ల అశోక్ కుమార్,నవీన్, అన్నవరం,అరుణ్ కుమార్,పవన్,శివారెడ్డి ఉన్నారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-అద్దంకి : వీఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేస్తున్న వీఆర్‌ఏ ఉద్యోగులకు ఎమ్మెల్యే సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాదయాత్రలో వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీమేరకు 21వేలు జీతం ఇవ్వాలన్నారు. డిఏతో కూడిన వేతనాలు అందించాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్‌ఏలుగా నియమించాలన్నారు. వీఆర్‌ఏలు చేస్తున్న నిరసన దీక్షకు తెదేపా తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వారి డిమాండ్లను పరిష్కరిస్తామన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

విశాలాంధ్ర - నిజాంపట్నం : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బీర్ అంబేద్కర్ అని ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రమైన నిజాంపట్నం పంచాయతీ ఎక్స్ మిలటరీ కాలనీ, థామస్ పేట, మిరియాలవారిపాలెం గ్రామాలలో వైస్ ఎంపీపీ ఉన్నవ వెంకటేశ్వర్లు, సంఘ పెద్దలు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదన్నారు. నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. వైస్ ఎంపీపీ ఉన్నవ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, ఎంపీపీ హరినాథ్ బాబు సహకారంతో ఎక్స్ మిలటరీ కాలనీలో ఏర్పాటు చేయబోతున్న అంబేద్కర్ 15 అడుగుల విగ్రహానికి భూమి పూజ చేశారు. ఉప సర్పంచ్ మోపిదేవి మార్కండేయులు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, మాజీ బోర్డు యూనియన్ అధ్యక్షుడు మోపిదేవి శ్రీనివాసరావు, కట్టుపల్లి శ్రీను, మాజీ ఎంపీటీసీ పేర్ల మోహన్ రావు, మిరియాల యేసు, మోపిదేవి శివ నాగరాజు, కన్న నాగేంద్రబాబు, సీతా నాగబాబు, శీలం సాంబయ్య, సంఘ పెద్దలు అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి అంబేద్కర్

విశాలాంధ్ర - నిజాంపట్నం : డాక్టర్ బీర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం రేపల్లెలో గిరిజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి గిరిజన ఐక్యవేదిక ఏపీ, టీఎస్ రాష్ట్ర కన్వీనర్ ఊసవరపు వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ప్రపంచ మేధావిగా, రాజ్యాంగ సృష్టికర్తగా సిద్ధికెక్కి అంటరానితనాన్ని రూపుమాపి అన్ని వర్గాల వారికి మేలు జరిగే విధంగా రాజ్యాంగం సృష్టించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బసవ కోటేశ్వరావు, జిల్లా ప్రెసిడెంట్ దేవరకొండ రవి, జిల్లా సెక్రెటరీ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, కారుమూరు సుబ్బారావు, జిల్లా మహిళా గౌరవ అధ్యక్షురాలు పద్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు కృషి

విశాలాంధ్ర - రేపల్లె : భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకునే బాధ్యతా ప్రతి ఒక్కరిపై ఉందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురష్కరించుకుని శుక్రవారం తాలూకా సెంటరులోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, సిపిఐ, ఎఐటియుసి నాయకులు చొక్కాకుల శివ శంకర్, సిరంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల వెంకటేశ్వరరావు, డి. నాగమల్లేశ్వరమ్మ, దుర్గ, సజ్జా రాజబాపయ్య, పోతురాజు పాల్గొన్నారు.

సమానత్వ చట్టాలు చేసిన అంబేద్కర్

- ఏఐటీయూసీ నాయకులు శ్యామ్యూల్



విశాలాంధ్ర - చీరాల : దేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం చట్టాల ద్వారా అందించిన మహనీయుడు అంబేద్కర్ అని నేటి పాలకులు రాజ్యాంగ బద్ధంగా పరిపాలించకుండా మానవ హక్కులను కాలరాస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఏఐటీయూసీ, సీపీఐ,డిహెచ్పిఎస్,ప్రజా వేదిక, ఆంధ్రప్రదేశ్ ఐక్య క్రిస్టియన్ జెఏసీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు,సీపీఐ ఏరియా కార్యదర్శి చిరుమల ప్రకాష్, ప్రజావేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం లు మాట్లాడుతూ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన ఆశయాలు నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు అచ్యుతుని బాబురావు,బీసీ ఫెడరేషన్ సభ్యులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, శ్రీమన్నారాయణ,వసంతారావు పాల్గొన్నారు.

గ్రేస్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : గ్రేస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షాలేమురాజు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మాజీ ఎంఎల్ఏ ముమ్మనేని వెంకట సుబ్బయ్య అన్నారు. మండలంలోని పెసర్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా నేత్ర వైద్యశిబిరాన్ని నిర్వహించారు. లంక గ్రామాల నుంచే కాక పరిసర గ్రామాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో వైద్య శిబిరంకు విచ్చేసి కంటి పరీక్షలు చేయించుకున్నారు. తొలుత మండలంలోని వెల్లటూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి షలేమురాజు నివాళులర్పించిన అనంతరం పెసర్లంకలో వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వై. సురేష్, మాజీ సర్పంచ్‌లు యలవర్తి మరియమ్మ, గోగినేని విజయలక్ష్మీ, బోరుగడ్డ సుబ్బారావు, శ్రీరాములు, దేవబత్తుని రవికుమార్, యల్లమాటి దాసు పాల్గొన్నారు.